అంబాల శ్రీధర్‌కు నంది పురస్కారం ప్రదానం

పురస్కారం స్వీకరిస్తున్న అంబాల శ్రీధర్

దేవరుప్పుల, సెప్టెంబర్ 15: షార్ట్ ఫిలిం రంగంలో విశిష్ట సేవ లకుగాను అంబాల శ్రీధర్‌కు పురస్కారం లభించింది. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్-తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్తంగా విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో తెలుగు భాషా దినోత్సవం, గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు నంది జాతీయ పుస్కారాన్ని శ్రీధర్‌కు ప్రదానం చేశారు. దేవరుప్పుల తహసిల్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీధర్ కరోనా సమయంలో మానవ సంబంధాలు, కుటుంబాల్లో దయనీయ స్థితిపై తీసిన షార్ట్ ఫిలింకు పురస్కారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పూర్వ నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావు, అధికార బాషా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతిబాయి చేతుల మీదుగా శ్రీధర్ అవార్డును అందుకున్నారు.

గణపతుల శోభాయాత్రలో డీజేలు పెట్టొద్దు : ఎస్సై

రఘునాథపల్లి, సెప్టెంబర్ 15: గణేశ్ నిమజ్జనం సమయంలో జరిగే శోభాయాత్రలో ఉత్సవ కమిటీలు డీజేలను వినియోగించొద్దని ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయకుల నిమజ్జనం సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాంతియుతంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. శోభాయాత్ర సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రతలు తీసుకోవాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే గీతాలు పెట్టొద్దని ఎస్సై కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

భగవద్గీతపై ఇంటింటా ధర్మ ప్రచారం

ప్రచారం చేస్తున్న జ్ఞాన వేదిక సభ్యులు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 15 : ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల స్వామి ఆశీస్సులతో హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లిలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. భగవద్గీతలో ప్రబోధించిన ధర్మాలను వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభోదసేవా సమితి చేర్యాల, జనగామ, భువనగిరి, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, లక్ష్మీనారాయణ, యాదగిరి, సాయిరాజు, శివరామకృష్ణ, సూరజ్, రాజేశ్వరీ, లత, కవిత, లావణ్య, నర్సమ్మ, సుకన్య, జయమ్మ, రాణి, భావన, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రంగప్ప చెరువులో నిమజ్జనానికి అనుమతి లేదు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 15 : జనగామ పట్టణంలోని రంగప్ప చెరువులో గణేశ్ నిమర్జనానికి అనుమతిలేదని అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణపతి మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను నెల్లుట్ల చెరువులో నిమర్జనం చేయాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామల నిర్వాహకులు గణనాథులను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమర్జనం చేసుకోవాలని సూచించారు. దీనికి ఉత్సవ కమిటీలు, ప్రజలు సహకరించాలని దామోదర్‌రెడ్డి కోరారు.

నైట్‌డ్యూటీ డాక్టర్లుగా పేషంట్ కేర్‌టేకర్..

స్టేషన్‌ఘన్‌పూర్ దవాఖానలో రోగులను పట్టించుకోని వైనం

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై వివరిస్తున్న కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 15 : నైట్ డ్యూటీ డాక్టర్ ఉన్నా పేషంట్ కేర్ టేకరే మెడిసిన్ ఇచ్చి పంపిన ఘటన స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వాసుపత్రిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన ఇల్లందుల కుమార్ తన కూతురుకు కాళ్లు పనిచేయడం లేదని శనివారం రాత్రి 2 గంటల ప్రాంతంలో మండల కేంద్రంలోని ప్రభుత్వాసుప్రతికి తీసుకొచ్చాడు. కాగా నైట్ డ్యూటీ డాక్టర్‌తోపాటు ఏఎన్ఎంలు విధుల్లో ఉన్నారు. అయితే వారు డాక్టర్‌కు సమాచారం ఇవ్వకుండా పేషంట్ కేర్ టేకర్‌తో నాలుగు గోళీలు ఇచ్చి తిరిగి ఉదయం రమ్మన్నారని ఇల్లందుల కుమార్ తెలిపారు. రాత్రి వేళ డాక్టర్ ఉన్నా ఆయన వైద్య పరీక్షలు చేయలేదని, అవగాహన లేని పేషంట్ కేర్ టేకర్లతో మందులు ఇప్పించడం ఎం త వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కుమార్ తన కూతురును దవాఖానకు తీసుకరాగా డాక్టర్ రక్త పరీక్షలకు రాశారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో ప్రైవేటు ల్యాబ్‌లో రక్త పరీక్షల రిపోర్టు ఆదారంగా చికిత్స చేస్తానని డాక్టర్ చెప్పారని వివరించారు. ప్రభుత్వ దవాఖానలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటే రోగులు ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు.

సమస్యలు వింటూ.. ఆత్మీయంగా పలకరిస్తూ

- బతుకమ్మకుంటలో ఎమ్మెల్యే పల్లా మార్నింగ్ వాక్
- స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

బతుకమ్మకుంటలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సిద్దెంకిలో వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహిళలు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 15 : స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలో సుడిగాలిలా పర్యటించారు. ఉదయం బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఉత్సాహంగా మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ప్రతిఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. వారి యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడి నుంచే ఫోన్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఎండీ అన్వర్ ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలియడంతో ఎమ్మెల్యే పల్లా నేరుగా అన్వర్ నివాసానికి చేరుకున్నారు. ఆయనను పరామర్శించడంతో పాటు వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరం ఏర్పడితే తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పల్లా హామీనిచ్చారు. మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్‌రావును వారి నివాసంలో ఎమ్మెల్యే పల్లా కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, పేర్ని స్వరూప, ముస్త్యాల దయాకర్, కోఆప్షన్ మెంబర్ మసిఉర్ రెహమాన్, గుర్రం నాగరాజు, పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక మసీదు గడ్డ

జనగామ రూరల్ : కులమతాలకు అతీతంగా మసీదు గడ్డ అందరికీ ఆదర్శంగా నిలవడంతోపాటు మతసామరస్యానికి ప్రతీకగా ఉందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ మండలం సిద్దెంకిలోని మసీదు గడ్డ వద్ద ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడి వద్దకు పల్లా రాగా మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించి భక్తులకు ఆయన అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఐక్యంగా నిలిచి కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మార్కెట్ చైర్మన్లు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్లె సిద్దిలింగం, కౌన్సిలర్ ముస్తాల దయాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మడిపల్లి సుధాకర్ గౌడ్, నాయకులు యాదగిరి, నాగరాజు, సందీప్, విఘ్నేశ్వర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లంబోదరుడి సన్నిధిలో తంబోల ఆట

- ప్రతి రోజు ఆటపై రూ.10 వేలు ఖర్చు
- రాత్రి 10 నుంచి ఉదయం 4 గంటల వరకు ఆడుతున్న భక్తులు
- శివునిపల్లిలోని ఓ మండపం వద్ద విచిత్రం

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 15 : దేవుడి సన్నిధిలో భజనలు, భక్తి గీతాలకు బదులు తంబోల ఆటలోని నంబర్లు వినిపిస్తున్నాయి. ఉన్నంతలో దేవుడికి నచ్చిన నైవేద్యాలు పెట్టి, కష్టాలు తొలగించు దేవుడా అని మనసార ప్రార్థించాల్సిన కొందరు తంబోల ఆడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని శివునిపల్లిలో ఓ వినాయకుడి మండపం వద్ద ప్రతి రోజూ గణపతికి పూజలు, అన్నదానం కొనసాగిస్తున్న నిర్వాహకులు తంబోల ఆట ఆడుతున్నారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు సుమారు 30 నుంచి 40 మంది ఉంటున్నారు. వివిధ పనులతో వచ్చిన ఆదాయంలో సుమారు రూ.200 నుంచి రూ.500 వరకు తంబోల ఆటలో పోగొట్టుకుంటున్నారు. ఇలా ప్రతి రోజూ సుమారు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆట నడుస్తుంది. జాక్‌పాట్, మిడిల్ లైన్, లాస్ట్ లైన్‌లో అధిక మొత్తం గెలుచుకున్న వారు ప్రతి రౌండ్‌లో 30 శాతం డబ్బును దేవుడి హుండీలో వేయాలి. హుండీలో వేసిన డబ్బులు ఉత్సవ కమిటీకి చెందుతాయి. తంబోల ఆట పేరుతో భక్తులు ఆర్థికంగా నష్టపోతూ ఉత్సవ కమిటీకి ఆదాయం సమకూరుస్తున్నారు. దేవుడిపై భక్తి ఉంటే ఉత్సవ కమిటీకి విరాళంగా ఇవ్వాలి లేదా సేవ చేసేలా చూడాలి. కానీ ఇందుకు భిన్నంగా తంబోల ఆట పేరిట డబ్బులు పోగొట్టుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా పోలీసులకు తెలియకుండానే జరుగుతున్నదా అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

స్కూల్ ఆటెండర్ మృతి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 15 : గుండెపోటుతో అటెండర్ మృతి చెందిన ఘటన మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన చింతకాయల బాలయ్య(48) చిల్పూరు మండలం లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఉదయం గ్రామంలోని వెంకటేశ్ ఇంటికి వెళ్లగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలయ్య గతంలో వీఆర్ఏగా పని చేశారు. బా లయ్య మృతితో స్థానికంగా విషాదం అలుముకుంది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ గిద్దెల రమేశ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్ కోరారు.

బాలికల గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ

ఉపేందర్

పాలకుర్తి,సెప్టెంబర్15: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా జేరిపోతుల ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా పసులాది ఎల్లయ్య, కార్యదర్శి గా బండిపల్లి మనోహర్, కోశాధికారిగా తాళ్లపల్లి యాకయ్య, సంయుక్త కార్యదర్శిగా గాయాల అంజనేయులును ఎ న్నుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి స్థానిక ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

శారద కుటుంబానికి సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 15: మండలంలోని సింగరాజుపల్లికి చెందిన మడిపల్లి శారద (22) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆర్థికంగా సాయం చేశారు. 2010-11 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన వీరు ఆదివారం మృతురాలి ఇంటికి వెళ్లి శారద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.13 వేలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో వారాల అనిల్, జోగు మహేందర్, నోములు సాగర్, ఎర్రం మహేందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న స్వామి

మృతుడి కుటుంబానికి పరామర్శ

బచ్చన్నపేట : మండలంలోని సాల్వాపూర్‌కు చెందిన నడిగొట్టు శంకరయ్య(48) అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని ఆదివారం పలువురు పరామర్శించారు. స్థానికుడైన బోయిని కొండస్వామి తనవంతుగా రూ.3 వేలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర కృష్ణ, వరిమడ్ల నారాయణ, గూడెపు కనకయ్య, గూనింటి భిక్షపతి, మహేశ్, జహంగీర్, నాగరాజు, శ్రీకాంత్, నర్సింహులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలి

ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకుర్తి, సెప్టెంబర్ 15 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్ర జెండా పార్టీలు ఏకం కావాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనే కుమారస్వామి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో వీరవనిత, చాకిలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం నియోజకవర్గం ఇన్‌చార్జి గుగులోత్ అరుణ్‌నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నో త్యాగా లు, పోరాటాలతో భూస్వాములు, పెత్తందార్లను ఎదురించిన వీరవనిత ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నాడు ఆంధ్రమహాసభ స్ఫూర్తితో ఎంతోమంది వీరులు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వేలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారని వివరించారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని కమ్యూనిష్టు పార్టీల నాయకులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి, నాయకులు కనకం సంధ్య, బత్తిని కుమారస్వామి, ఉడుత గణేశ్, ఉడుత బిక్షపతి , నల్లమల్ల కిరణ్, బత్తిని ప్రశాంత్, అశోక్, రాజా, ఖాజర్‌భాషా, సాంబరాజు పాల్గొన్నారు.

వినాయక మండపాలను పరిశీలించిన డీసీపీ

చిల్పూరు,సెప్టెంబర్ 15 : మండలంలోని చిన్నపెండ్యాలలోని వినాయక మండపాలను జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ శనివారం అర్ధరాత్రి పరిశీలించారు. డీసీపీ మాట్లాడుతూ గణపతుల నిమజ్జనాన్ని శాంతియుతంగా కొనసాగించాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. శివారులోని చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, ఆదర్శ యూత్ సభ్యులు తాళ్లపల్లి ప్రసాద్, తాళ్లపల్లి గణేశ్, తాళ్లపల్లి హరిశ్, పల్లె భరత్, తాళ్లపల్లి రంజిత్, ప్రేమ్, దారం సతీశ్ పాల్గొన్నారు

ఘనాథపల్లిలో అన్నదానం చేస్తున్న యూత్ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ బాధ్యులు

వైభవంగా గణపతి నవరాత్రి వేడుకలు

ఉత్సవ కమిటీల నేతృత్వంలో అన్నదానాలు, ప్రదర్శనలు

నెల్లుట్ల శివారులోని శ్రీనివాస్‌నగర్‌లో చిన్నారి శ్రీఆధ్యకు బహుమతి ప్రదానం చేస్తున్న ఉత్సవ కమిటీ బాధ్యులు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 15: మండల కేంద్రంలోని గణపతి మండపం వద్ద యూత్ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమ పూజ నిర్వహించి అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు చేశారు. మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ), మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ భాషుమియా మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు లక్ష్మీనారాయణ, సంతోష్‌కుమార్, విజయ్‌కుమార్ సతీశ్‌గౌడ్, అశోక్, అనిల్, రఘుచారి, ప్రశాంత్, సంజయ్, రాజేశ్, లక్ష్మణ్, నాగరాజు, మహేందర్, సాయి పాల్గొన్నారు.

గణపతి మండపాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు

లింగాలఘనపురం : వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలోని నెల్లుట్ల శివారు శ్రీనివాస్‌నగర్‌లోని గణపతి మండపం వద్ద భక్తుల భజనలతోపాటు చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. గర్వందుల నవీన్, శృతిఝా కూతురు శ్రీఆధ్య కూచిపూడి నాట్యం చూపరులను కట్టిపడేసింది. అనంతరం ఉత్సవ కమిటీ బాధ్యులు శ్రీఆధ్యకు బహుమతి ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.

గణపతి మండపాల్లో అన్నదానం

స్టేషన్ ఘన్‌పూర్ : గణపతి నవరాత్రి వేడుకలు ముగుస్తున్న సమయంలో ఉత్సవ కమిటీలు వినాయక మండపాల్లో అన్నదానాలు చేస్తున్నాయి. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో జై గణేశ్ కురుమ యూత్ ఆధ్వర్యంలో గట్టు మొగిళి రేణుక దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గణపతిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా శివునిపల్లిలోని బొడ్రాయి వద్ద శ్రీగణేష్ యూత్ ఆధ్వర్యంలో సుంకరి పెంటయ్య జ్ఞాపకార్థం సుంకరి సమ్మయ్య, సుంకరి శ్రీనివాస్ దంపతులు, ఆర్టీసీ కాలనీలో ఐత నర్సింహులు, శివునిపల్లిలో మన గణేశ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భోజనాలు చేశారు.

19న వరద బాధితుల సహాయార్థం 'ధూం ధాం'

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 15 : వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కోసం ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో 'ధూం ధాం' సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 50 మంది కళాకారులు తమ ఆట-పాటలతో అలరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు హాజరవుతారని తెలిపారు. సేకరించిన విరాళాలను సీఎం రేవంత్‌రెడ్డికి పంపుతామన్నారు.

విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడిగా ధర్మారెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 15 : విజయ డెయిరీ, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విజయ డెయిరీ కేంద్రంలో జిల్లా కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో ధర్మారెడ్డిని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దామెర నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కుర్రెముల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఎడబోయిన రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా గుర్రెపు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, ఆంజనేయులు, నర్సయ్య, రాజు, అంజయ్య, మల్లారెడ్డి, స్వామిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచేందుకు, పాడి రైతులకు రుణాలు ఇప్పించేందుకు కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను రైతులకు చేరేలా చర్యలు తీసుకుంటానని వివరించారు.

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

దేవరుప్పుల, సెప్టెంబర్ 15: మండలంలోని పెదమడూరుకు చెందిన చెరుకు నర్సింహులు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని ఎస్సై సృజన్‌కుమార్ పట్టుకున్నారు. పోలీసుల తనిఖీల్లో 15 క్వింటాళ్ల బియ్యం లభించాయి. వీటిని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రేషన్ బియ్యం కొన్నా, నిల్వ చేసినా కేసు నమోదు చేస్తామన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కూలిన పెచ్చులు

పాఠకులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

కూలిన స్లాబ్ పెచ్చులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 15 : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం మధ్యాహ్నం భవనం పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడి పడ్డాయి. ఈ క్రమంలో ఐదుగురు పాఠకులతో పాటు సిబ్బందికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. అప్పటి వరకు అక్కడే కూర్చొని చదువుకుంటున్న పాఠకులు ఎదురుగా ఉన్న వినాయక మండపం వద్ద అన్నప్రసాదం కోసం వెళ్లిన సమయంలో ఘటన జరగడంతో ఘోర ప్రమాదం తప్పినట్లయింది. 1961లో నిర్మించిన ఈ భవనంతో పాటు పక్కనే 1953లో నిర్మించిన ఉన్న భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇటీవల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యార్థం కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చి వెళ్లారు. ఆర్డీవో, తహసీల్దార్ గ్రంథాలయాన్ని పరిశీలించి కొత్త భవనం నిర్మాణానికి ఇటీవలే కొలతలు తీసుకొని వెళ్లినట్లు లైబ్రేరియన్ రామచంద్ర నాయక్ తెలిపారు. ప్రస్తుతానికి గ్రంథాలయాన్ని స్థానిక వీవర్స్ కాలనీలోని పాత డీఈవో కార్యాలయానికి మార్చడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్స్ : డీఈవో

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 15 : రాష్ట్రంలోని పర్యాటక రంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో 'యువ టూరిజం క్లబ్స్' ఏర్పాటుకు కృషి చేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము, గుణాత్మక విద్య జిల్లా సమన్వయ అధికారి బొమ్మనబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారొక ప్రకటన విడుదల చేశారు. ప్రతి కబ్‌లో 7వ తరగతి నుంచి 10 లేదా 12వ తరగతి చదివే విద్యార్థులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ప్రతి పాఠశాల యువ టూరిజం క్లబ్‌లో 25 మంది విద్యార్థులు ఉంటారని పేర్కొన్నారు. ప్రతీ క్లబ్‌కు విద్యార్థి నాయకుడు, ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. అన్ని తరగతుల నుంచి బాలబాలికల ప్రాతినిధ్యం సమానంగా ఉంటుందన్నారు. విజ్ఞాన విహార యాత్ర, శాస్త్ర సాంకేతిక ఉన్నత విద్యా సంస్థలు, చారిత్రక కట్టడాల సందర్శనలో ఈ క్లబ్‌లు సహ విద్యార్థులకు మార్గదర్శనం చేస్తాయని వెల్లడించారు. ఈ నెల 20వ తేదిలోగా క్లబ్‌ల ఏర్పాటుకు జిల్లాలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని రాము ఆదేశించారు.

బాధితుడికి బాల్య మిత్రుల చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న బాల్యమిత్రులు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 15 : మండలలోని సాగరం గ్రామానికి చెందిన బొరగాని గోపాల్ అనారోగ్యానికి గురై ఇటీవల వైద్య చికిత్స పొందాడు. ఈ నేపథ్యంలో బాల్య మిత్రులు రూ.25 వేలు పోగుచేసి ఆదివారం బాధితుడికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్‌కు తమవంతు సాయం చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో బైరి రవి , ఈరబత్తిని విజయ్, రొడ్డ రాజు, బజ్జూరి శ్రీధర్, హుస్సేన్, ఇల్లందుల బాబు, కత్తుల మొగిలి పాల్గొన్నారు.

చెన్నూరు పాఠశాలలో జరిగిన సమావేశంలో పూర్వవిద్యార్థులు

పూ